

పుష్పా అలంకరణతో ముస్తాబైన అమ్మవారు



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి దంపతులు



## నేత్రపర్వంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం



అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు

సంజీవరెడ్డి నగర్, జూన్ 20, ప్రభాతవార్త : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం మంగళవారం నేత్రపర్వంగా కొనసాగింది. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్వర్ణ దంపతులు పట్టు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా మంత్రి దంపతులకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఈఓ అన్నపూర్ణ, ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్ పర్యవేక్షణలో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. అమ్మవారి కల్యాణంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మేయర్ విజయలక్ష్మీ, డిప్యూటి మేయర్ మోతే శ్రీలతరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, కార్పోరేటర్‌లు కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరి, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఘనంగా రథోత్సవం..** బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం అంగరంగా వైభవంగా జరుగుతుంది. ఇందులో భాగంగా రథోత్సవం నేడు వైభవంగా జరగనుంది. బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలను దృష్టిలో ఉంచుకుని అధికారలు భారీ ఏర్పాట్లు చేశారు.




హైదరాబాద్ వార్త


## ఆరోగ్య 'యోగ'ం

- సకలరోగాలకు, రుగ్మతలకు పరిష్కారం
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం




హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త: "పంచేంద్రియాం నయనం ప్రధానం" అంటే పంచేంద్రియాలలో కళ్లు అతిముఖ్యమైనవని అర్థం. ఒక అవయాన్ని ప్రస్తావించేటప్పుడు చెప్పే సూక్తి ఇది.కానీ మనిషి ఆరోగ్యవంతమైన జీవన గమనానికి అన్ని అవయవాలు సక్రమంగా పని చేయాలి. అలా చేయాలంటే సర్వోత్తమమైన మార్గమే యోగా. రోజూ గంటపాటు దీనిని ఆచరించిన వారికి జీవింతంలో ఆరోగ్యయోగం లభిస్తుంది. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

**యోగా దినోత్సవ నేపథ్యం..** యోగా ఒక ఆరోగ్య ప్రసాదిని అని భారతదేశంలో ఐదువేల ఏళ్లక్రితమే గుర్తించి, ఆసనాలు, సూర్య నమస్కారాలను ఆచరించారు. దీని ప్రాధాన్యత గుర్తించిన భారత ప్రభుత్వం. ప్రపంచవ్యాప్తంగా చేయాలనే ఉద్దేశ్యంతో 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదన పెట్టింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో దానికి ఆమోదం లభించింది. జూన్ 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో దీనిని ఆచరిస్తున్నారు. ముఖ్యంగా భారత దేశంలో యోగాకు విస్తృతమైన ఆదరణ ఉంది. దేశవ్యాప్తంగా ఈరోజున అవగాహన కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, సిద్ధమవుతున్నాయి.

**ఎన్నో ఆసనాలు..** యోగాలో 87లక్షల రకాల ఆసనాలు, ప్రక్రియలు ఉన్నాయని.. కాలక్రమంలో అవి 27రకాలుగా రూపొందాయని యోగా నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పాదహస్తాయనం, వక్రాసనం, త్రికోణ ఆసనం, వృత్తత్రికోణ ఆసనం, భుజంగ ఆసనం, సెలభ ఆసనం, ధనుర్ ఆసనం, ఉత్తానపద ఆసనం, పవన యుక్త ఆసనం, చక్రాసనం, సర్వాంద ఆసనం, మత్స్యాసనం, పద్మాసనం, వజ్రపాసనం, ఉష్ట్రాసనం, సంపూర్ణ మత్స్యేంద్ర ఆసనం ఉన్నాయి. ప్రాణాయామం విభాగంలో తపాలభాతి, అనులోమ,విలోమ ప్రాణాయానం, భ్రమరీ ప్రాణాయామం, సీతలీ ప్రాణాయామం, సీతలీ, సీత్కారీ, సదాంత, సూర్యభేద యామం ఉన్నాయి. ఇవికాక సూర్యనమస్కారాలు ఉన్నాయి. ఒక్కో ఆసనం ఒక్కో అవయవంలో కదలికలను తెస్తూ మనిషి ఆరోగ్యవంత జీవనానికి దోహదం చేస్తాయి.

**రోజుకో గంట.. జీవితం ఆరోగ్యపంట**

రోజురోజుకూ మనిషి యాంత్రిక జీవనయానంలో పడి అనారోగ్యాలకు గురవుతున్నాడు. అతిపిన్న వయస్సులో గుండెపోటు, క్యాన్సర్, షుగర్, ఆస్తమా , జీర్ణకోశ, శ్వాసకోశ, కండరాల నొప్పి, థైరాయిడ్ వంటి రోగాల భారిన పడుతున్నాడు. ప్రతి మనిషి ఓగంట యోగాను ఆచరిస్తే జీవితాంతం ఆరోగ్యంతో జీవించవచ్చని యోగా నిపుణులు చెబుతున్నారు. ఒక్కో రోగానికి ఒక్కో ఆసనం యోగాలో ఉన్నాయని ఈ ఆసనాలు వల్ల పంచేంద్రియాలు, జీర్ణ, శ్వాస, రక్త ప్రసరణ వ్యవస్థలు అదుపులో ఉంటాయని అంటున్నారు. యోగాతో ఆరోగ్యంతోపాటు మానసిక రుగ్మతలను కూడా అదపులో ఉంచుకునే అవకాశాలు ఉన్నాయని,నిత్యం యోగా సాధనతో మనోనిబ్బరాన్ని నింపుకొని మానసిక ఒత్తిడిని తట్టుకుని, ప్రశాంతంగా ఉండే అవకాశం ఉందని యోగాను ఆచరిస్తున్న వారు వివరిస్తున్నారు.

**ఉపాధి యోగా..** ఇప్పుడు యోగా ఆరోగ్య ప్రధాయినిగానే కాకుండా ఉపాధి యోగం కల్పించే అవకాశంగా మారింది. ప్రపంచంతోపాటు దేశంలో యోగా పట్ల విస్త్రత ఆదరణ పెరుగుతన్న నేపథ్యంలో యోగా గురువుల అవసరం ఏర్పడుతోంది. విద్యాసంస్థల్లో బోధన ఒత్తిడిని విద్యార్థులు తట్టుకునేందుకు యోగా సాధన చేయించేందుకు ఆయా సంస్థలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈనేపథ్యంలో యోగా నేర్పించేవారి అవసరం ఏర్పడుతుంది. యోగా సాధన కేంద్రాలను కూడా పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్‌లో సుమారు 200పైగా యోగా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో యోగా నిపుణులకు ఉపాధి అవకాశాలు మెండుగా పెరుగుతున్నాయి. అంతేకాకుండా దేశంలోని యూనివర్సిటీలు యోగా కోర్సును ప్రవేశపెడుతున్నాయి.

## ప్రైవేటు బడుల్లో భద్రతెంత?

- అపార్టుమెంట్‌లు, ఇరుకు గదుల్లో పాఠ్యాంశాల బోధన
- చాలా పాఠశాలల్లో కనిపించని క్రీడా మైదానాలు
- రాజకీయ ఒత్తిళ్లతో అడ్డగోలుగా అనుమతులు
- చూసీచూడనట్లుగా విద్యాశాఖ అధికారులు
- అనుకోని సంఘటనలు జరిగినప్పుడే హడావిడీ





హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: నగరంలో ప్రైవేట్ స్కూళ్లు పేరెంట్స్‌కు టెన్షన్ పెట్టిస్తున్నాయి. విద్యార్థులు స్కూలుకు వెళ్లి ఇంటికి తిరిగొచ్చేదాక తల్లిదండ్రులకు భయాందోళన ఉంటుంది. ఇటీవల స్కూళ్లు ప్రారంభం కావడం, పలు ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఘటనలను చూస్తే తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తల్లి దండ్రులు పిల్లల భద్రత విషయం పెద్దగా పట్టించుకోకుండా పాఠశాలకు పంపుతున్నారు. పాఠశాలల్లో ఏదైనా అనుకోని అగ్నిప్రమాదం జరిగితే వారి భద్రత ఎంత వరకు పదిలం అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఏమీ జరగనంత వరకు భాగానే ఉంటుంది. ముందు జాగ్రత్తలు తీసుకుంటే బడిలో బాల్యానికి భరోసా ఉంటుంది. నగరంలో జిప్లస్ నుండి మొదలుపెడితే జీప్లస్4వరకు బహుళ అంతస్తుల్లో ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ఇరుకు గదుల్లో, కనీసం వాహనం కూడా లోపలికి వెళ్లలేని ప్రాంతాల్లో ఇలాంటి బహుళ అంతస్తుల భవనాల్లో పాఠశాలలను నిర్వహిస్తున్నారు. వేలమంది విద్యార్థులను ఇరుకు గదుల్లో కుక్కుతున్నారు.ఇలాంటి భవనాల్లో అనుకోని పరిస్థితుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే విద్యార్థులు బయటపడే మార్గాలు మాత్రం కనిపిస్తలేవు. పాఠశాలలు గుర్తింపు తీసుకునే సమయంలో, రెన్యూవల్ సమయంలో మాత్రమే ఫైర్‌సేఫ్టీ సర్టిఫికేట్ తీసుకుంటున్నారు. చాలా ప్రాంతాల్లో అధికార విపక్షాలకు చెందిన రాజకీయ నాయకులు,వారి అనుచరులే యాజమాన్యాలుగా ఉడటంతో వారి నుండి వచ్చే వత్తిడితో నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. గతేడాది కూకట్‌పల్లి, అబిడ్స్ ఘటనలతో అప్రమత్తమైన విద్యాశాఖ గ్రేటర్‌పరిధిలోని స్కూళ్ల పరిస్థితులపై సర్వే చేసింది. సుమారు 2500లకు పైగా ఉన్న సూళ్లలో 60శాతం వరకే ఫైర్‌సేఫ్టీ అనుమతులు ఉన్నాయని తేలింది. మిగతా 40శాతం స్కూళ్లలో ఎలాంటి అనుమతులు లేవని గుర్తించింది. ఇవి ఏళ్లనాటివి కావడంతో అనుమతులు తీసుకోలేదని వెల్లడైంద్ది.

**కిడ్స్‌ప్లే స్కూల్‌లో మంటలు.. పరుగులు పెట్టిన చిన్నారులు**

నగరంలోని మణికొండలోని జాలీ కిడ్స్‌ప్లే స్కూల్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. స్కూల్‌లోని ఫస్ట్‌ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సిబ్బంది, చిన్నారులంతా బయటకు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన మున్సిపల్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదం గురించి చిన్నారుల తల్లిదండ్రులకు తెలవడంతో స్కూల్ వద్దకు పరుగులు తీశారు. అగ్నిప్రమాదంతో భయాందోళనకు గురైన చిన్నారులను ఇంటికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. పిల్లలు క్షేమంగా బయటపడ్డారని.. ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే ఏం చేసేవారని నిలదీశారు. కాగా ఈ ప్రమాదానికి కారణం విద్యుత్‌షాట్ సర్క్యూట్ అని తెలుస్తుంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మణికొండ ప్లేస్కూల్‌లో షార్ట్ సర్క్యూట్

- ఉపాధ్యాయుల అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం
- మున్సిపల్ కమిషనర్ స్పందనను ప్రశంసించిన స్థానికులు

నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త : మణికొండలోని ఓ ప్రైవేటు ప్లేస్కూల్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ఎగిసి పడ్డాయి. ఉపాధ్యాయుల అప్రమత్తతతో విద్యార్థులు ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. తరగతి గదిలో విద్యార్థులు చదువుకుంటుండగానే పెద్దగా శబ్దం చేస్తూ ఒక్కసారిగా కరెంటు వైర్ల నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. గదులన్నీ పొగతో నిండిపోయాయి. భయంతో విద్యార్థులు కూడా బయటకు పరుగులు తీశారు. విద్యార్థులందరిని మరో భవనంలోకి మార్చారు. ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న వెంటనే కమీషనర్ ఫల్గుణ్ కుమార్ డిజాస్టర్ వాహనంను ఆ పాఠశాలకు పంపించి మంటలు ఆర్పివేయించారు. తమ బిడ్డలకు ఏమైందో అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్రుతగా పాఠశాలకు పరుగులు తీసుకుంటూ వచ్చారు. విద్యార్థులంతా క్షేమంగా ఈ అగ్ని ప్రమాదం నుంచి బయట పడడంతో యాజమాన్యం, తల్లిదండ్రులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో మణికొండ మున్సిపల్ కమీషనర్ స్పందించి డిజాస్టర్ వాహనంను పంపించడంతోనే ప్రమాద తీవ్రత తగ్గిందని, మంటలు అదుపులోకి వచ్చాయని స్థానికులు పేర్కొన్నారు. ఆలస్యం అయితే మంటలు మరింత పెరిగేవని, అధికారులు స్పందించిన తీరుపట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మంటలు అదుపులోకి వచ్చిన తరువాత నిపుణులు పరిశీలించి పాఠశాలలోని మొదటి అంతస్థులో ఉన్న ఏసీ వైర్ల వద్ద నుంచే ఈ అగ్ని ప్రమాదం జరిగిందని తేల్చారు. సంఘటనా స్థలంను కమీషనర్ ఫల్గుణ్ కుమార్ సందర్శించి ప్రమాదం ఎలా జరిగిందని ఆరా తీశారు. సకాలంలో ప్రమాదాన్ని గుర్తించి పిల్లలను బయటకు తీసుకెళ్లడం వలన పెనుముప్పు తప్పిందని కమీషనర్ అభిప్రాయపడ్డారు. అలాగే పలువురు రాజకీయ నాయకులు సైతం ప్రమాదం జరిగిన పాఠశాలను సందర్శించారు.

## ఆర్టీసి ఉద్యోగులకు నిమ్స్‌లో మెరుగైన సేవలు



డైరెక్టర్ బీరప్పను సన్మానిస్తున్న ఆర్టీసి ఎండీ సజ్జనార్

హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త: నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో ఆర్టీసి ఉద్యోగులు, సిబ్బందికి మెరుగైన సేవలందించేందుక ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప తెలిపారు. మంగళవారం నగరంలోని బస్‌భవన్‌లో ఆర్టీసి ఎండీ సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇటీవల డైరెక్టర్‌గా పదవీబాధ్యలు చేపట్టిన బీరప్పను ఎండీ సజ్జనార్ శాలువాతో సత్కరించారు. ఎలాంటి సమస్యతోనైనా నిమ్స్‌కు వసేనత నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. ఆస్పత్రి చెల్లింపులను వేగంగా మంజూరు చేసేలా చొరవ తీసుకోవాలని సజ్జనార్‌ను కోరారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ వెంట నిమ్స్ క్రెడిట్ కలెక్షన్ ఇంచార్జ్ శ్రీధర్, సురేష్ ఉన్నారు.

## కదిలిన జగన్నాథ రథయాత్ర

**పోటెత్తిన భక్తజనం**

మూసాపేట, జూన్ 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యంలో మంగళవారం మూడు గంటలకు శ్రీ జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ రథయాత్ర ప్రారంభోత్సవానికి రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్యే కృష్ణారావులు పాల్గొన్నారు. హైదర్‌నగర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి థియేటర్ వద్ద గల పోచమ్మ టెంపుల్ దగ్గర నుండి బాలానగర్ వై జంక్షన్ వరకు ఈ యాత్ర కొనసాగుతున్నట్లు తెలిపారు.





ఇందిరాపార్కు నుంచి ఆబిడ్స్ ఇస్కాన్ మందిరానికి వెళుతున్న జగన్నాథుని రథయాత్ర

## ఆ ఎమ్మెల్యే ఎవరూ..?

- నగరంలో చర్చానీయంగా మారిన ఫోన్ సంభాషణ
- మహిళా కార్పొరేటర్‌తో ఓ ఎమ్మెల్యే రాత్రి వేళ సంభాషణ



హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త : అధికార పార్టీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి వివాదాస్పదంగా మారుతోంది. మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం, ఫోన్లలో సంభాషించినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటికి సరైన ఆధారాలు వెలుగులోకి రానప్పటికీ సోషల్ మీడియాలో కథనాలు ప్రచారం అయ్యాయి. సదరు ఎమ్మెల్యే ఓ మహిళా కార్పొరేటర్‌తో రాత్రివేళ అనుచితంగా మాట్లాడినట్లు పుకార్లు వ్యాపించాయి. మూడు రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసిన ఆనేత.. వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారు. తిన్నావా.. లేదా? అర్థరాత్రి వరకూ ఏమీ తినకపోతే ఆరోగ్యం ఏమవుతుంది అంటూ ఓ రకంగా అడిగి, ఆ తర్వాత ఆమెతో అసభ్యకరంగా మాట్లాడటంతో ఒక్కసారిగా ఆ కార్పొరేటర్ షాకైంది. అనంతరం ఆయన మాట్లాడిన సంభాషనను ఫోన్‌లో రికార్డు చేసింది. ఈ క్రమంలో ఆ ఆడియోను పార్టీ అధిష్టానం వద్దకు తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ సందర్బంగా మంత్రి వద్ద బాధితురాలు కన్నీరు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. రాత్రిళ్లు మహిళా కార్పొరేటర్‌కు ఫోన్‌చేసి వ్యక్తిగత విషయాలను ఆడగడం అసభ్యకరంగా మాట్లాడటం తీవ్ర దుమారం రేపింది. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి చేరినట్లు సమాచారం. అయితే ఆయన ఎవరన్నది చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంలో ఇద్దరు ఎమ్మెల్యేల పేర్లు బలంగా వినిపిస్తుండా వారి అనుచరులు మాత్రం కొట్టిపడేస్తున్నారు. కాగా, మహిళా కార్పొరేటర్‌తో ఎమ్మెల్యే సంభాణపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం ఎంత అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో వాలా మంది టికెట్ ఆశిస్తున్నా రు. టికెట్ దక్కించుకునేందుకు ఇదో రకమైన గేమ్‌ప్లే చేసి ఉండవచ్చని స్థానిక నేతలు అంటున్నారు.






## పాతబస్తీలో ఘనంగా విద్యా దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న యాకుత్‌పుర ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి,చార్మినార్ జోన్ ఉప విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూబాబు

చార్మినార్, జూన్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పాతబస్తీలోని పలు ప్రాంతాలలో విద్యా దినోత్సవం జరిగింది.పాతబస్తీ రెయిన్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మనబస్తీ- మనబడి కార్యక్రమంలో ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి పాల్గొన్నారు. ఆధునీకరించిన రెయిన్‌బజార్ ప్రభుత్వ పాఠశాల భవనంతో పాటు మూడు డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే పాషాఖాద్రి ప్రారంభించారు. స్కూల్ విద్యార్థులకు ఆయన నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫాంలను ఆయన పంపిణీ చేశారు.



కొత్తగా ప్రారంభం కానున్న తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంగళవారం జ్యోతి రిహార్సల్ చేస్తున్న పోలీసులు

### పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలి : ఏడిఇ అంబేద్కర్



మొక్కలు నాటి, నీరు పోస్తున్న ఏడిఇ అంబేద్కర్

మూసాపేట, జూన్ 20, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కెపిహెచ్‌బి కాలనీ ఏడిఇ అంబేద్కర్ అన్నారు. మంగళవారం కెపిహెచ్‌బి సబ్‌స్టేషన్ ఆవరణలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు వాతావరణంలోని సమతుల్యాన్ని పెంపొందిస్తుందని, కాలుష్య ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు సకాలంలో కురవాలన్నా చెట్లు సమృద్ధిగా ఉండాలన్నారు. మొక్కలు నాటడం ద్వారానే భావితరాలకు ప్రాణవాయువు అందించిన వారమవుతామని అన్నారు.

## విద్యాభివృద్ధిలోఊహించని విధంగా పురోగతి

**బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి**



అధ్యాపకులు,విద్యార్థులతో సుధాకర్‌రెడ్డి, గరిగంటి రమేష్, పులిజగన్

హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతిబాటలో నడుస్తుందని తొమ్మిదేళ్లలో ఊహించని విధంగా విద్యాభివృద్ధి లో పురోగతి సాధించిందని బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లోని విద్యా దినోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంబర్‌పేట్ కాచిగూడ ప్రైమరీ స్కూల్‌లో బిఆర్ఎస్ నాయకులు గరి గంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, నగేష్‌గౌడ్, మురళీకృష్ణ, విజితారెడ్డి తదితరులతో కలిసి పాఠశాల అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేటర్ విద్యారంగాన్ని తలదన్నే విధంగా ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తూ.. మరోపక్క సంక్షేమశాఖల వారీగా కొత్తగురుకుల పాఠశాలలు నెలకొల్పుతూ సత్ఫలితాలు సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమ నాయకుల జీవన్‌గౌడ్, కోట్లరామ్, మాధవరెడ్డి, జనార్ధన్, జెడి రాహుల్,దిలీప్‌కుమార్ నేత, బాబాగౌస్ పాల్గొన్నారు.

## మనిషికి యోగా ఒక అద్భుత మార్గం

**డాక్టర్ మనోజ్‌రెడ్డి సూచన**

సైఫాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: శరీరాన్ని మనసును సంయోగం చేసే అద్భుత మార్గం యోగా అని, ఇది ఆసనాలతో అవయువలను మర్ధన చేస్తుందని, ధ్యానంతో మనసుకు కళ్ళెం వేస్తుందని ప్రాణాయామంతో ప్రాణశక్తిని ఉద్దీపితతం చేస్తుందని సుల్తాన్‌బజార్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ భవ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి చెప్పారు. ఈ నెల 21న యోగా ఇంటర్‌నేషనల్ డేని పురస్కరించుకుని మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. యోగా శారీరకంగా, మానసికంగా మనిషిని సర్వ శక్తిమంతుడిగని చేస్తుందని, అందువల్ల నేటి ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో మానవుడి యాంత్రిక జీవితంలో రోజురోజుకు యోగా ప్రాధాన్యం సంతరించుకుంటున్నదని చెప్పారు. యోగా అంటే అందరూ ఆదేదో కఠోర సాధననే భావన చాలామందిలో ఉందని, వాస్తవానికి దీనిలో భాగమైన తెలికైన ఆసనాలతో ఎంతో లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. అధునిక జీవశైలిలో ముడిపడిన కుంగుబాటు, ఆందోళన, నిరాశనిస్పృహాలతో మానసిక సమస్యల దగ్గర నుంచి భంగిమ మారటం, నడుం నోప్పి, అజీర్ణం, అధిక రక్తపోటు, మధుమెహం వంటి జబ్బుల వరకు ఎన్నింటికో యోగా చక్కటి పరిష్కారం చూపుతుందన్నారు. యోగాలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మనోజ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మాణికేశ్వరీనగర్ బస్తీపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష

**నోముల ప్రకాష్ గౌడ్**



దీక్షకు మద్దతు తెలుపుతున్న నోముల ప్రకాష్ గౌడ్

తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త: మాణికేశ్వరీనగర్ బస్తీపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల ప్రకాష్ గౌడ్ ఆరోపించారు. మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కోసం 78 రోజులుగా చేస్తున్న దీక్షకు నోముల ప్రకాష్ గౌడ్ సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతంగా హాస్పిటల్ కోసం చేస్తున్న దీక్ష మంచిద న్నారు. ప్రభుత్వం, ఓ.యూ అధికారులు చొరవ తీసుకొని ఆసుపత్రి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఓ.యూ అధికారులు పెట్రోల్ బంక్‌లకు, ఇతర వ్యాపారాలకు స్థలాలను ఇస్తున్న ఓ.యూ ప్రజల కోసం ఆసుపత్రికి ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. అవసరమైతే తాను రిట్‌పిటీషన్ కూడా వేసేందుకు ముందుంటానన్నారు. అధికార పార్టీ నాయకులు ఈ విషయంలో మౌనం పాటించడం సరైంది కాదన్నారు. రానున్న ఎన్నికల్లో తాను నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించే ఆలోచనలు ఉన్నాయని తాను గెలిస్తే మొదట ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ..బ్లాక్ అధ్యక్షులు నేతికార్ సురేష్ లాల్, బిబ్లాక్ అధ్యక్షులు జగదీష్, మాజీ కార్పొరేటర్ ఎమ్మార్ శ్రీనవాస్, బ్రహ్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మయబ్రహ్మ నరసింహ్మ, లాజరస్, వేముల శ్రీనివాస్, ఏసీ నర్సింహ్మా, లింగయ్య, బోదాసు నర్సింహ్మా, ముత్తయ్య, రవి పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యను అందిస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే మాగంటి



జవహర్ నగర్‌లో విద్యా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, జూన్ 20, ప్రభాతవార్త : విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడంతో పాటు మెరుగైన వసతి, ఏర్పాట్లు చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. మంగళవారం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో ప్రభుత్వం పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక రెసిడెన్షియల్ స్కూల్‌లు, గురుకులాలు, మోడల్ స్కూల్‌లు పేద విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత స్కూల్ యూనిఫామ్‌లను అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సంక్షేమ పథకాలలో మొదటగా నిలిచే విధంగా ఆదర్శవంతంగా రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ నడిపించారని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్‌లు దేదిప్యవిజయ్‌కుమార్, సిఎన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, చిన్నరమేష్, పవన్‌ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, శ్యామ్‌రావుముదిరాజ్, యి.నర్సింగరావు, గజ్జల బాలకృష్ణ, విజయ్‌సింహా, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కోకాపేట్‌లో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త : కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గండిపేట మండలం కోకాపేట ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ జి.శివారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భం గా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు యూనిఫాం, అకాడమిక్ బుక్స్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి పౌరులని, మీలో చాలా మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఎం.పి, ఎమ్మెల్యేలు కూడా కావచ్చన్నారు. శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యాశాఖకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకొని చదువులు చెప్పే విధంగా డిజిటల్ తరగతులు ప్రారంభించామన్నారు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా, సీనియర్ నేతలు పి.చంద్రశేఖ ర్‌రెడ్డి, టి.మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్, పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బండ్లగూడలో మేయర్ మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు, మణికొండలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు మన ఊరు మన బడి కార్యక్రమంలో విద్యార్థులకు దుస్తులు, నోటు బుక్కులు పంపిణీ చేశారు.

## వైభవంగా అక్కన్న మాదన్న మహంకాళి మందిర వార్షిక బోనాలు



విలేకర్ల సమావేశంలో పాల్గొన్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం కమిటి ప్రతినిధులు

చార్మినార్,జూన్ 20 ప్రభాతవార్త : శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం 75వ వార్షిక బోనాలు,శ్రీ మహంకాళి జాతర ఉత్సవాలను జూలై నెల 7వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి చైర్మన్ రామ్‌దేవ్ అగర్వాల్ తెలిపారు. మందిరం హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఆషాడ మాసంలో ప్రతీ శుక్రవారం మందిరంలో మాతృమూర్తులచే కుంకు మార్చన కార్యక్రమం జరుగుతుందని,జూలై 9వ తేదీన అమ్మవారి ఘటం ప్రతిష్టాపన,17వ తేదీన ఏనుగు అంబారీపై అలకరించిన అమ్మవారి ఘటం ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఈ విలేకర్ల సమావేశంలో శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం కమిటి సలహాదారులు రాజారత్నం,డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్,కోశాధికారి ఎ.సతీష్ కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్‌లు పాల్గొన్నారు.

## నాటక రచయితకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం ప్రదానం

నాంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికి గాను పైడి లక్ష్మయ్య స్మారక కీర్తి పురస్కారాన్ని మంగళవారం ఉదయం విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది విద్యా ఉత్సవాల వేదికపై ఉత్తమ నాటక రచయిత విభాగంలో ప్రముఖ నాటక రచయిత చిలువేరు రఘురాంకు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్‌తో కలిసి పుర స్కారం ప్రదానం చేశారు. రఘురాం గత 5 దశాబ్దాలుగా నాటక రచయితగా ఖైదీ, తత్కాల్, యజ్ఞం, పద్మవ్యూహం, కొత్తమలుపు వంటి ఎన్నో నాటకాలను రచించి నాటక రంగానికి ఎనలేని విశేష సేవలందించారు. తత్కాల్, యజ్ఞం నాటకాలకు ఉత్తమ నాటక రచయితగా పురస్కారాలూ అందుకున్నారు. ఇంటర్మీడిట్ బోర్డులో 36 సంవత్సరాలు సంయుక్త కార్యదర్శి హోదాలో ఉద్యోగ విరమణ పొంది ప్రస్తుతం ఫిలిమ్ సెన్సార్‌బోర్డు సభ్యుడుగా పనిచేస్తున్నారు.

## విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

**బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్**

హైదరాబాద్,జూన్ 20,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేస్తూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. విద్యార్థి లోకానికి ఏం చేశారని దశాబ్ది ఉత్సవాల్లో విద్యాదినోత్సవం జరుపుతున్నారని ప్రశ్నించారు. రూ.5వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, గురుకుల పాఠశాలలను అద్దెభవనాల్లో నిర్వహిస్తున్నారని ఏఒక్క పాఠశాల కూడా సొంతభవనాలు లేకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల సమస్యలు తీర్చిననాడే అసలైన విద్యాదినోత్సవమని రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో విద్యా దినోత్సవం

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త : బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను ఒక ఆయుధంగా మలుచుకోవాలని సూచించారు.అధ్యాపకులు ఎప్పటి కప్పుడు బోధనలో వస్తున్న మెళుకువలను గుర్తించి అవగాహన చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా డా.విజయ్‌కుమార్,రాజనీతి విభాగాధిపతి డా.రామాచారి ఈ దశాబ్ది కాలంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను వివరించారు.ఈ కార్యక్రమంలో డా.వెంకటేశ్వర్లు,పద్మకుమారి,అఫ్సర్ ఉన్నీసా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎక్కాల కన్నా

హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని కాచిగూడ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎక్కాల కన్నా, మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా ఆధ్వర్యంలో మంగళవారం విద్యా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, జామెంట్రి బాక్స్‌లు, పెన్నులు, పెన్సీల్స్‌తోపాటు స్పోర్ట్స్ కిడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విశాల్‌ముదరిజర్, అశోక్‌రెడ్డి, అశోక్‌కాకా, మేఘరాజ్, నరిర్సింగ్‌రావు కాకా, సాగర్, కొండయ్య, వంశీగోపాల్‌యాదవ్, అంజమ్మ, సునీతా, లక్ష్మి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: 44వ శ్రీజగన్నాథ రథ యాత్ర కార్యక్రమం మంగళవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా జరిగింది. డివిజన్ కార్పొరేటర్ జి. మహాలక్ష్మీరామన్‌గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్ భక్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రథంపైన స్వామి వారిపైన పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా వారిని అర్చకులు రథంపైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. హారే రామ, హారే కృష్ణా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ రథయాత్రలో వేలాది భక్తులు పాల్గొని భక్తిగీతాలను అలాపించారు. భజనలు చేశారు. భక్తిగీతాలను అలపించారు. నృత్యాలు చేశారు.

## సమస్యలు తెలుసుకుంటా.. అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తా

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి**

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని బస్తీల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెల్సుకుంటా, వాటిని కంటోన్మెంట్ అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తా అంటూ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన కంటోన్మెంట్ వార్డు 2పరిధిలోని రసూల్‌పురా ప్రాంతంలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. వాటిని త్వరలోనే కంటోన్మెంట్ అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## పాఠశాలలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్నాం



రాంగోపాల్‌పేట డివిజన్ లో మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట జూన్ 20,ప్రభాతవార్త : పాఠశాలలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్నామని,ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు మౌళిక వసతులను కల్పిస్తున్నామని, తెలం గాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు.తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాంగోపాల్‌పేట డివిజన్ కవాడీగూడ,బన్సీలాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఆయన స్థానిక కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌తో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పనులు చేపట్టి నూతనంగా తీర్చిదిద్దిన పాఠశాల నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పాఠశాలలకు నూతన శోభను తెచ్చిపెడుతుందన్నారు.కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులు ప్రాథమిక దశనుంచే ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగినట్లైతే వారు అనుకున్న గమ్యాన్ని చేరుకుంటారని అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూరి కుమారి,సుమన్ రాథోడ్,హెచ్ ఎం సిహెచ్ ఉమాదేవి,ఎన్.నిర్మల వెంకటేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలల టీచర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్**



ముట్టడి కార్యక్రమంలో టీచర్లనుద్దేశించి ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జూన్ 20 ప్రభాతవార్త: కస్తూర్బా పాఠశాలల్లో తొలగించిన 937 మంది టీచర్లను తక్షణమే ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది టీచర్లు మంగళవారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న 937 మంది టీచర్లను ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని ఆరోపించారు. మెరిట్ ఆధారంగా 937 మంది టీచర్లును కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోవడం జరిగిందని కాని విద్యా శాఖ అధికారులు మౌకికంగా చెప్పి తీసుకున్నారని, ప్రతి ఏడాది మార్చి మాసంలో టెర్మినెట్ చేస్తున్నారని, ప్రసుత్తం 937 మంది టీచర్లను తొలగించి 1241 మంది కాంట్రాక్ట్ టీచర్ల రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను ఇటీవల ప్రభుత్వం జారీ చేసిందని ఆయన తెలిపారు. మరొక ప్రక్క 937 మంది టీచర్లను తొలగించడం దారుణమన్నారు. పని చేస్తున్న తాత్కాలిక పోస్టులలో మళ్లీ తాత్కాలిక ఉద్యోగులను నియమించరాదని సుప్రీంకోర్టు ఆదేశాలను జారీ చేసిందని, ఆ ఆదేశాల ప్రకారం వీరిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీల వెంకటేష్, బిసి నాయకులు అంజీ, సతీష్, వెంకటేష్, నాగబ్రహ్మాచారి, రవి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం మెరుగుకు కెసిఆర్ సాహసోపేత నిర్ణయాలు

**అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



అంబర్‌పేటలో విద్యా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ ప్రభుత్వ తొమ్మిదేళ్ల ప్రగతి ప్రస్థానంలో సరికొత్త విద్యా విప్లవంతో యావత్ దేశానికే పాఠాలు నేర్పుతోందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాణాప్రతాప్ పంక్షన్‌హాల్‌లో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో విద్యారంగం కోసం సిఎం కెసిఆర్ తీసుకున్న చర్యలను వివరించారు. కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు దశలవారీగా మెరుగుపరిచేందుకు 'మన ఊరు-మన బడి' అనే కార్యక్రమాన్ని రూ.7289 కోట్లతో అమలు చేస్తున్నదని వివరించారు. ఈ పథకం ద్వారా డిజిటల్ విద్యతో పాటు 12 రకాల మౌళిక వసతులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 26,065 పాఠశాలల్లో ఏర్పాటు అవుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధం చేస్తుండడంతో విద్యార్థులకు పాఠశాలల పట్ల ఆసక్తి, చదువుపట్ల ధ్యాస పెరుగుతున్నదని చెప్పారు. విద్యాతోనే వికాసం, విద్యతోనే ఆత్మవిశ్వాసమని అన్నారు. ప్రతి తరగతి గది, తరగని విజ్ఞానగని అని వ్యాఖ్యానించారు. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో సుమారు 1200 మంది ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా దినోత్సవంలో పాల్గొనడంతో సభా ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ప్రసంగంతో విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిఇవో విజయలక్ష్మి, ఐఒఎస్ నిజాముద్దీన్, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జులై 5-7వరకు అంతర్జాతీయ ఫార్మా ఎగ్జిబిషన్

హైదరాబాద్, జూన్ 20,ప్రభాతవార్త: ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా -భారత ప్రభుత్వ వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో జూలై 5,6,7 తేదీల్లో అతిపెద్ద అంతర్జాతీయ ఫార్మా ఎగ్జిబిషన్‌కు నగరంలోని హైటెక్స్ వేదిక కానుంది.ఈమేరకు మంగళవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రవి ఉదయ్ భాస్కర్, లక్ష్మీ ప్రసన్నలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నాణ్యమైన ,సామాన్యుడు సైతం కొనగలిగే జనరిక్ ఔషదాలను అందించేందుకు 2013లో ఈవేదిక స్థాపించబడిందని హైదరాబాద్, న్యూఢిల్లీ, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాల్లో ఎనిమిది ఎడిషన్లు పూర్తిచేసుకుందన్నారు. ఇప్పుడు తొమ్మిదవ ఎడిషన్ సైతం హైదాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో ఇండియా నుంచి 375కిపైగా ఎగుమతిదారులు ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు.



జూనియర్ కాలేజీ విద్యార్థినులతో సమావేశమైన సీనియర్ సివిల్‌జడ్జి రాధికా జైశ్వాల్

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల పరిశీలన

నాంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, న్యాయ మూర్తి జస్టిస్ తుకారాంజీల ఆదేశాల మేరకు, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సెషన్స్‌జడ్జి ప్రేమావతి సూచలన మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధికా జైశ్వాల్ మంగళవారం పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి అక్కడ విద్యార్థులకు మౌళిక సదుపాయాలు, వెండింగ్ మిషన్స్, పరిశుభ్రత తదితర వసతులు సరిగ్గా అందుతు న్నదీ లేనిది పరిశీలించారు. మరుగుదొడ్ల మరమ్మత్తుల్లో ఉన్న కళాశాలలో యాజమాన్యానికి వాటిని వెంట నే పూర్తిచేసి నివేదకను సమర్పించాలని తెలిపారు. రాధికా జైశ్వాల్ ఆయా కళాశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు.

## బస్తీబాటతో సమస్యలు పరిష్కారం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్**



రవీంద్రనగర్‌లో నిర్వహించిన బస్తీబాటో ఆదం సంతోష్‌కుమార్

తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న బస్తీబాటతో స్థానిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని టీపీసీసీ ప్రదాన కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్ రవీంద్రనగర్ బస్తీలో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి బస్తీలో బస్తీ పోరు కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చెప్పేది ఒకటి చేసేది మరోకటన్నారు. ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలిపెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, జీడీ అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, అనిల్, జయరాజ్, సతీష్, మహేందర్, చక్రం పాల్గొన్నారు.

## ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ

నాంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : తెలంగాణ ప్రగతి సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.పాండు ముదిరాజ్ సంస్మరణార్థం ఆయన 8వ వర్ధంతిని పురస్కరించుకొని ఇటీవలే పాఠశాలలు ప్రారంభమై పేద విద్యార్థులు నోట్‌బుక్స్ కొనుక్కోవడానికి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాఠశాలల విద్యార్థులకు ఉచితం నోట్‌బుక్స్‌ను 21 బుధవారం ఉదయం 11గంటల నుండి ఫతేనగర్ నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దనున్న భగత్‌సింగ్ పార్క్ మైదానంలో పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.సంతోష్‌గౌడ్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ రవికుమార్‌లు ముఖ్యఅతిథులుగా విచ్చేసి విశిష్ట అతిథులు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బోయిన్‌పల్లిల సబ్‌ఇన్స్‌పెక్టర్ ఎ.రాజు తదితరులతో కలిసి ఈ ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేస్తారని వివరించారు.

## బిజెపిలో కార్యకర్తలకు తగిన గుర్తింపు



గౌతమ్‌పురి కాలనీలో రోడ్డు ప్రమాదానికి గురైన బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సీనియర్ నాయకురాలు కీర్తిరెడ్డి

యూసుఫ్‌గూడ, జూన్ 20, ప్రభాతవార్త : బిజేపి నాయకులు కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు వారిని అన్ని విధాల అండగా నిలవడం జరుగుతుందని సీనియర్ బిజేపి నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. ఎర్రగడ్డ గౌతమ్‌పురి కాలనీకి చెందిన బిజేపి సినియర్ కార్యకర్త విజయ్ ఇటీవల ప్రమాదానికి గురై గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కీర్తిరెడ్డి విజయ్ నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో నేతల గూడురి శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పూరీ జగన్నాధ్ రథయాత్ర



పూరి జగన్నాథ్ రథ యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 20 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్ చౌరస్తాలోని శ్రీ జగన్నాథ్ దేవాలయంతో పాటు పలు ప్రాంతాలలో మంగళవారం శ్రీ పూరీ జగన్నాథ్ రథ యాత్ర అత్యంత వైభవంగా జరిగింది.మధుబన్ కాలనీలో నిర్వాహకులు ఘనంగా శ్రీ పూరీ జగన్నాథ్ రథ యాత్ర ఊరేగింపును నిర్వహించారు.ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. బుచ్చిరెడ్డి, రోహిత్,మున్న,మధుకర్,టి.చిన్న,శ్రీ కాంత్‌రెడ్డి, శ్రీ పూరీ జగన్నాథ్ రథ్ యాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు : మంత్రి



ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి : చిత్రంలో విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరుణ, విద్య డైరెక్టర్ దేవసేన, అనితారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో గడచిన తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా జరిగిన విద్యా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సకల హంగులతో, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దబడిన ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవాల్లో భాగంగా ఇక్కడి జిల్లెలగూడ జడ్పీ పాఠశాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం తరపున యూనిఫారాలు, పాఠ్య, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు టాబ్‌లు పంపిణీ చేశారు. విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని జిల్లెల నర్సింహారెడ్డి కళావేదికపై ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలో చదువుతున్న సుమారు 25 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంవత్సరానికి రూ.136 కోట్లతో రెండు జతల యూనిఫారాలు, రూ.190 కోట్లతో ఉచిత పుస్తకాలు, రూ.35 కోట్ల ఖర్చుతో రాగి జావా ఇవ్వాలని సిఎం నిర్ణయించారన్నారు. ఈ నేపథ్యంలో విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల మందికి 56కోట్ల విలువగల పుస్తకాలు, 2వేల మంది టీచర్లకు 34.25 కోట్ల విలువ చేసే ట్యాబ్‌లు నేడు అందిస్తున్నారని వెల్లడించారు. మన ఊరు మన బడి కార్యక్రమం సందర్భంగా మొదటిదశ కింద 9123పాఠశాలలను రూ. 3,497కోట్లతో అభివృద్ధిచేసి అందులో 1000 పాఠశాలలను నేడు రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరుల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. దశాబ్ద కాలంలో పెద్ద ఎత్తున నిధులు విద్యా రంగానికి కేటాయించి రాష్ట్రంలో విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా తయారు చేయాలన్నదే సిఎం ఆకాంక్ష అని తెలిపారు. ప్రతిభ గల పేద, మధ్య తరగతి విద్యార్థుల విదేశీ విద్య కలను నెరవేర్చడానికి ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను అందిస్తూ ప్రోత్సహిస్తున్నదని ఆమె అన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం సబితారెడ్డి పదవ తరగతి పరీక్షల్లో 10 జిపిఎ పాయింట్లు సాధించిన విద్యార్థులను సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అదే విధంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, పాఠశాల విద్యా డైరెక్టర్ దేవసేన, జిల్లా రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, మీర్‌పేట్ మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకట రమణ, డిఇఓ సుశీందర్‌రావు, ఆర్డీఓ వెంకటయ్య, ఎమ్మార్వో జనార్ధన్‌రావు, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గజ్జల రాంచందర్, పలువురు కార్పొరేటర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్షా 16 వేల రూపాయ విరాళం : కొసికె ఐలయ్య

**తుర్కయాంజాల్, జూన్ 20 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భీరప్ప స్వామి, కామరాతిదేవి, మహంకాళిదేవి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కోశికె ఐలయ్య సంపూర్ణ దంపతులు భీరప్ప ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ మేకం అంజయ్యకు రూ.1లక్ష 16వేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవం బీరప్పస్వామి ఆలయనిర్మాణానికి తన వంతు సహాయం అందజేయడం పూర్వజన్మ సకృతంగా భావిస్తునన్నారు. భగవంతుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్క శేఖర్‌యాదవ్, హనుమంత్‌గౌడ్, వేముల శంకర్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, రాములు, ఎండి షఫీ, శ్రీకాంత్, నవభరత్‌కాలనీ, ప్రగతినగర్‌కాలనీ, ఇందిరమ్మ కాలనీ అసోసియేషన్ల సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం : కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్



కంటివెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటన్న మంగమ్మ శివకుమార్

**తుర్కయాంజాల్, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ అన్నారు. గంగిరెడ్డి కాలనీ 21వ వార్డు పరిధిలో కొత్తకుర్మా మంగమ్మశివకుమార్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు పథకం చేపట్టిందన్నారు. కంటి పరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్నవారికి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్, సూపర్‌వైజర్ నరసింహ, నరేందర్, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలు

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూలై 2వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సూచనల మేరకు పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డిల అధ్వర్యంలో క్విజ్ పోటికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పలు విద్యాసంస్థలకు వెళ్లి క్విజ్ పోటీ గురుంచి యువతీ, యువకులను కలిసి క్విజ్ పోటీలో పాల్గొనేందుకు పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్విజ్ పోటీద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్‌నేత, తలాటి రమేష్‌నేత, పగడాల శ్రీశైలం, విజయ్, రామకృషగౌడ్, పెద్దవూర సైదులు, శ్రీను(డల్లి), కృష్ణ, శ్రావణ్ కురుమ, శివ, నాభి, మహేష్, బాలు, శ్రీను, విప్లవ్‌రెడ్డి, జగదీష్, సంతోష్, నవీన్, ఉదయ్, అనుదీప్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023 ఫలితాలలో దిల్‌సుక్‌నగర్ నారాయణ ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న వెంకట్‌రెడ్డి, రాధాకృష్ణ తదితరులు

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** దిల్‌సుక్‌నగర్ నారాయణ కళాశాల విద్యార్థులు ఆదివారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023 ఫలితాలలో ప్రభంజనం సృష్టించి తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా కళాశాల కోర్ డీన్ వెంకట్‌రెడ్డి, రాధాకృష్ణలు మాట్లాడుతూ జాతీ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 9వ ర్యాంకును దిల్‌సుక్‌నగర్ డివిజన్‌నుండి బాలాజీరెడ్డి సాధించాడని తెలిపారు. అదేవిధంగా అన్ని కేటగిరిలతో కలిసి 100 లోపు ర్యాంకుల లోపు 15మందికి, 1000 లోపు ర్యాంకుల లోపు 82 మందికి, 150 మంది విద్యార్థులకు 5 వేల లోపు, 168 మంది విద్యార్థులకు 10 వేలలోపు ర్యాంకులు సాధించారని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను వారు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రాజు, ఎజిఎం కేశవరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు లేకుండా చర్యలు : కార్పొరేటర్ శాంతి శేఖర్



చిన్నారులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న కార్పోరేటర్ శాంతిశేఖర్

**నాచారం, జూన్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థి దినోత్సవ సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ శాంతిశేఖర్ పాల్గొని పిల్లలకు పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. అదేవిదంగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంలో మానిటర్‌ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాం సత్యనారాయణ, అంజి, దాసరి కర్ణ, మంగోల్, శివకుమార్, మారయ్య, విఠల్ యాదవ్, పాండునాయక్, కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రాజేష్ గౌడ్, శివ, వాసు, శ్రీనివాస్, నరసింహ, హరిప్రసాద్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యకు కేసిఆర్ ప్రాధాన్యత : ఉప్పల

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ జైపురికాలనీ కొత్తపేటలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణలతో కలిసి మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, నాయకులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** బోనాల పండుగ ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్‌కు కార్పొరేటర్ భాగ్యలక్ష్మి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు గత సంవత్సరం కూడా దేవాలయ కమిటీ నిధులు పెంచలేదని, ఈ సారి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా దేవాలయాలవద్ద తగిన భద్రతా ఏర్పాటు చేయాలని సూచించారు.

## ప్రగతి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ



విద్యార్థులకు యూనిఫాంలను అందిస్తున్న కౌన్సిలర్ అర్చన తదితరులు

**హయత్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దఅంబర్‌పేటమున్సిపాలిటీ 15వ వార్డు(మర్పల్లి)లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ పాశం అర్చన దామోదర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలను, యూనిఫాంలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొమ్మిదేళ్ల కాలంలో అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా విద్యారంగం అభివృద్ధిలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. గురుకుల పాఠశాలలతో పాటు ఉన్నత విద్యకు సంబంధించి కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాల కల్పనతో పాటు అవసరమైన సామాగ్రిని సమకురుస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ వాహిద్, ఉపాధ్యాయులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి : బలాల

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మలక్‌పేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 40 లక్షలతో నిర్మించిన పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. దేశానికి భవిష్యత్తు విద్యార్థులని, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలతోపాటు యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రమేష్, కోఆర్డినేటర్ రజిత, సైదాబాద్ మండల ఉప విద్యాశాఖాధికారి రాధాకృష్ణ, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, నరసరాజు, ఇఇ పీర్‌సింగ్, ఎఇ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యతే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



నోటుపుస్తకాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త:** నేటి విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తార్నాక డివిజన్‌లోని విజయ డెయిరీ క్వార్టర్స్‌లో ఉన్న ప్రైమరీ స్కూల్, ఘడిస్కూల్‌లల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్‌రెడ్డి హాజరై పిల్లలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, యునిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి గురుకుల పాఠశాలలు నిలుస్తున్నాయన్నారు. విద్యారంగానికి సీఎం కేసీఆర్ పెద్ద పీఠవేస్తున్నారని కొనియాడారు. మన ఊరు మన బడితో స్కూలల్లో సమస్యలు తీరాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత : డాక్టర్ వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త :** మహిళల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు తెలిపారు. సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుతో సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న ఎనిమిది రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తామని తెలిపారు. 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. 57 రకాల పరీక్షల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేస్తామని తెలిపారు. ఉచితంగా చేసే 57 రకాల పరీక్షలతో పాటు దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 134 పరీక్షలు చేస్తామని తెలిపారు. మహిళలకు వస్తున్న వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే సులభంగా నయం చేయవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీత, వైద్యాధికారి అర్చన, వెంకటరమణ, రఘు, సంజయ్‌నాయక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మామిడిపల్లి, బాలాపూర్‌లలో కంటి వెలుగు ప్రారంభం : మేయర్ పారిజాత



కంటి వెలుగును ప్రారంభిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 11వ డివిజన్ మామిడిపల్లిలో 18వ డివిజన్ బాలాపూర్ సాయిబాలాజీ టౌన్‌షిప్‌లో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్లు సుక్క శివకుమార్, బందారి మనోహర్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. బాలాపూర్‌లో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్‌కుమార్, మామిడిపల్లిలో జంగయ్య, ఆవుల కృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుపట్ల ఆసక్తి విద్యార్థులు పెంపొందించుకోవాలి : కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ ప్రైమరీ పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, నూతన లైబ్రరీని ప్రారంభించారు. విద్యార్థులకు ప్యాడ్‌లు భాహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగ చదివి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు నాయకులు కొత్త తిరుమల, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు అండగా ఉంటాం : బిఎల్ఆర్



ఉద్యమకారునికి ఫ్రిడ్జ్ ను అందిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, జూన్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్యమించిన ఉద్యమ నాయకులను కాపాడుకొని అండగా నిలుస్తామని బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రాసర్కిల్ పరిధిలోని మీర్పేట్ డివిజన్ ఎస్సీ కాలనీకి చెందిన కటిక మోహన్ కు మటన్ షాపుకు ఉపయోగపడే ఫ్రిడ్జు ఉపాధి కల్పించారు. కార్యక్రమంలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, రవీందర్ రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధి జంపాల్ రెడ్డి, కత్తుల రాజ్ కుమార్, షేర్ మణెమ్మ, ఏనుగు సీతారాంరెడ్డి, సహారా రవీందర్ మరాఠా, రాంబాబు, మేదరి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు..



ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**నేరెడ్‌మెట్, జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు మరెవ్వరు చేయడం లేదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కాలనీలో బంటి సాయి సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నేరెడ్‌మెట్ సీఐ నాగరాజుతో కలసి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేరాలు దాదాపు అదుపులో ఉన్నాయన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్సార్ ప్రసాద్, గంగాధరి క్రిష్ణ, గణేష్, సైదులు, సతీష్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీను, సాయినాథ్, రమేష్, తరుణ్, శోభన్, నవీన్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు: కన్నాగౌడ్



నోటు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి, కన్నాగౌడ్

**ఎల్.బి.నగర్, జూన్ 20 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని విద్యతోనే అభివృద్ధి భవిష్యత్తు ఉంటుందని నాగోలు ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు కందికంటి కన్నా గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగోలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. మన బస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా ఐఎఫ్‌బి పండ్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, పాఠశాల చైర్పర్సన్ శైలజ సమక్షంలో పూర్వ విద్యార్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన జరుగుతుండడం వల్లే ప్రతి ఏడాది ఉత్తమ ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమానికి కృషి : హయ్యుత్‌హుస్సేన్





విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్న హయ్యుత్‌హుస్సేన్ హబీబ్

**మలక్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త:** మలక్‌పేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ డే సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడు అబ్దుల్ ఖాద్రి, గౌరవ అతిథులుగా కెప్టెన్ సయ్యద్ హమీద్‌రాజా, విజిలెన్స్ అధికారులు షకీల్, బాలకృష్ణ, చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హయ్యత్ హుస్సేన్ హబీబ్ తదితరులు విచ్చేసారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖాద్రి మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో పాఠ్యాంశాలను బోధిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం హబీబ్ మాట్లాడుతూ విద్యార్థు లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వారు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, కాస్మొటిక్ కిట్లు తదితర వాటిని అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.విద్యాసాగర్, డివిజన్ ఉపాధ్యక్షుడు అసిఫ్‌బాయ్, నాయకులు అజీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



చిన్నారులకు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేసిన కార్పొరేటర్ మీనా

**నేరెడ్‌మెట్, జూన్ 20 ప్రభాతవార్త:** విద్యా దినోత్సవ వేడుకలను మంగళవారం వినాయక్‌నగర్‌డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ ప్రాథమిక పాఠశాల, ఆర్.కె పురంలో ఉన్న ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేసారు. చిన్నారులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంనుండే విద్యతోపాటు పలు కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఎస్సార్ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, చెన్నారడ్డి, మహేష్, రాజు, రాజేష్, రవీందర్, రఘుపతి, రమేష్, నవీన్, అవినాష్, శ్యామ్, తిక్కం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మీర్‌పేట్, బడంగ్‌పేట్‌లలో సిఎం కెసిఆర్‌కు నాయకుల పాలాభిషేకాలు

**సరూర్‌నగర్, జూన్ 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి రూ.50 కోట్ల చొప్పున నిధులు ప్రకటించిన సిఎం కెసిఆర్‌కు బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాలాభిషేకం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాల ఎదుటు పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో సిఎం ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్‌లో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, బడంగ్‌పేట్‌లో పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.